RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

## ప్రచారంలో దూసుకెళ్తున్న కెపి




అగ్నిన్యూస్, గిద్దలూరు: సార్వత్రిక సమరం మొదలవడంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి సోమవారం పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివపురం సురేంద్ర కుమార్, పెండ్యాల కిరణ్, దమ్మల జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి ,కావేటి ఈశ్వర్ నాయుడు, టైలర్ వలి , బడావలి , దేవ నగరం నేమిలయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మార్చి :19 మంగళవారం సంపుటి : 29 సంచిక :58

# హెూరాహెూరీ తప్పదా?



- సంక్షేమ ఫలాలను నమ్ముకున్న తాటిపర్తి..
- చేరికలతో బలం పెంచుకుంటున్నానంటున్న గూడూరి



అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం: నియోజకవర్గంలో రాజకీయ వేడి రగలుకుంది... ఇరు పార్టీ అభ్యర్థుల ప్రకటనలతో గోపీలు అటు నుంచి ఇటు నుంచి అటు నేటికీ గెంతుతూనే ఉన్నారు. అభ్యర్థుల ప్రకటనతో ఇంతకాలం స్తబ్దుగా ఉన్న నియోజకవర్గంలో మా పార్టీ గెలుస్తుంది అంటూ ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు తెలియజేస్తున్న కూడా అంతరంగీకంగా ఇరు పార్టీలలో మైనస్లు ఉన్న మాట మాత్రం వాస్తవం. నియోజకవర్గంలో అభ్యర్థులుగా ప్రస్తుతం వైయస్ఆర్సీపీ తరఫున చంద్రశేఖర్ తెదేపా తరపున ఎరిక్షన్ బాబు నిలుస్తున్నారని వార్తలు నియోజకవర్గంలో వినపడుతున్నాయి. కానీ మరో పులివెందుల అని పేరుగాంచిన నియోజకవర్గ కోటలు బద్దలు కొడతానని గూడూరి తెలియజేస్తుంటే మరోవైపు పులివెందుల వలే పేరు గాంచిన ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని బద్దలు కొట్టడం గతంలో ఎవరికి సాధ్యం కాలేదు,ప్రస్తుతం ఎవరికి సాధ్యం కాదంటూ చంద్రశేఖర్ అంటున్నారు. వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి చంద్రశేఖర్ అతి తక్కువ సమయంలోనే నియోజకవర్గంలో ప్రజల మన్ననలను పొందిన మాట మాత్రం వాస్తవం. తనను ఇన్చార్జిగా ప్రకటించి న వెంటనే తాటిపర్తి స్థానికంగానే నివాసం ఉంటూ ఒకటికి రెండు కార్యాలయాలను ఏర్పాటు చేయడమే కాక నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారు. సమస్య తమకు ఉందంటే సమస్యలు పరిష్కారానికి ఆయన కృషి చేశారు. అతి తక్కువ కాలంలోనే సమస్యలపై తనను సంప్రదించిన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం చేయడమే కాక

(మిగతా 2లో)

## టీడీపీ గెలుపు లక్ష్యంగా వ్యూహాలు



అగ్ని న్యూస్, మార్కాపురం: తెలుగుదేశం పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి గెలుపు లక్ష్యంగా వ్యూహాలు పన్నుతున్నారు.పార్టీ నాయకులతో, కుటుంబ సభ్యులతో ప్రచార పర్వంలో దూసుకుపోతున్న టిడిపి, గ్రామాల వారీగా కొత్తగా చేరే వారిని గుర్తించడం, పార్టీని బలోపేతం చేయడం ద్వారా ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. మార్కాపురం ఎమ్మెల్యేగా గెలుపొంది, రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో తన పాత్ర పోషించాలని కందుల ఉవ్విళ్లూరుతున్నారు. ఆయా మండలాల్లో, పట్టణాల్లో టిడిపికి సానుకూలమైన వాతావరణం ఉందని ఈ సందర్భంగా కందుల భావిస్తున్నారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి విజయాన్ని చేకూర్చాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## మార్నింగ్ కాఫీ సమయంలో వైకాపా నాయకులతో ఎమ్మెల్యే కేపీ చిట్ చాట్



- గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

గిద్దలూరు: పట్టణంలోని పలువురు వైసీపీ నాయకులను, ప్రజలను గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి సోమవారం ఉదయం కలిశారు. గిద్దలూరు పట్టణంలోని చిన్న మసీద్ సెంటర్ లో ఎమ్మెల్యే కేపీ పలువురు వైసీపీ నాయకులను, ప్రజలను మార్నింగ్ కాఫీ సమయంలో కలిశారు. వారితో కలిసి కాఫీ తాగి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలనీ కోరారు. గిద్దలూరు అభ్యర్థి గా మీ కేపీ ని, ఎంపీ అభ్యర్థి గా చెవిరెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కేపీ వెంట పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలం కేంద్రమైన తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సోమవారం సందర్శించారు. సబ్ కలెక్టర్ వెంట తర్లుపాడు తహసీల్దార్ అబ్దుల్ హమీద్, ఎస్ఐ వేముల సుధాకర్, విఆర్ ఓ భాస్కర్ రెడ్డి, విఆర్ఏ చెన్నయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే వైసీపి ప్రభుత్వ అజెండా

- ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాను ..ఎంపిగా చెవిరెడ్డిని గెలిపించాలని కోరుతూ పొదిలి లో ప్రచారం చేసిన అన్నా కృష్ణ చైతన్య

అగ్ని న్యూస్, పొదిలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం, మరియు మారుమూల గ్రామాల్లో పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం అజెండా అని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని పెద్ద బస్టాండ్, రామాలయం వీధి,ఆంధ్రబ్యాంక్ బజార్, అమ్మవారిశాల వీధి ఏరియాలోని పలు వీదుల్లోని ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబుని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. సందర్భంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాలనలో గ్రామాల అభివృద్ధి ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎన్నడూ అమలు చేయని విధంగా పథకాలు అమలు చేసారన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సచివాలయం,వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు.కావున మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చూసుకోవాలంటే మీ ఆశీర్వాదాలు అందించాలని ఎమ్మెల్యే అన్నా తనయుడు కోరారు.ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడుని పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు ,ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పొదిలి మండల,పట్టణ వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,మండల కన్వినర్ లు, జెసియస్ ఇంచార్జి లు,కార్యకర్తలు,సోషల్ మీడియా సభ్యులు,సచివాలయ కన్వినర్ లు,గృహ సారదులు తదితరులు పాల్గొన్నారు.



## హెూరాహెూరీ తప్పదా?

వారి కుటుంబ సభ్యుల వలే మెలగుతూ ప్రతి సమస్యను తన సొంత సమస్యలు వలె ఆలోచిస్తూ ఆర్థిక సహాయాలు చేస్తూ అతి తక్కువ సమయంలోనే నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందిన మాట మాత్రం వాస్తవం. నియోజకవర్గంలోని 5 మండలాల్లో అతి తక్కువ సమయంలోనే గుర్తింపు పొందిన ఏకైక నాయకుడిగా తాటిపర్తిని చెప్పుకోవచ్చు.. కానీ తీవ్ర స్థాయిలో నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు వెలువెత్తుతున్న నేపథ్యంలో తాటిపర్తి గతంలో ఉన్న నాయకులు చేపట్టిన ఆకృత్యాలను సఫలీకృతం చేయడానికి కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో గతంలో గ్రూపులు ఏర్పాటు జరిగిన మాట మాత్రం వాస్తవం. ఒకవైపు వాటిని ఎవరికి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నే మరోవైపు పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. గతంలో నియోజకవర్గంలో జరిగిన విషయాలు ఏవి తనకు తెలియవని కానీ ప్రస్తుతం తన ద్వారా ఏమైనా తప్పిదం జరిగితే తనకు ప్రత్యక్షంగానే తెలియజేయాలని ఒకవైపు కోరుతూనే తాను పై స్థాయి నుండి రాలేదని నేను మీలో ఒకటినని మీ సమస్యలు పరిష్కరించడానికి జగనన్న ఆదేశాల మాత్రమే వచ్చానని ఆయన అంటున్నారు. గతంలో ఉన్న తప్పిదాలు భవిష్యత్తులో జరగవ ని రానున్న కాలం మనదే అంటూ తాటిపర్తి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కానీ కొద్ది రోజులుగా నియోజకవర్గంలో తెదేపాలో చేరికలు జరుగుతున్నాయి. అందుకు కారణం కూడా గత పాలకులు చేపట్టిన వర్గాలే కారణం అంటూ ఐదు మండలాలకు చెందిన ఆ పార్టీ కు చెందిన నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. ప్రస్తుతం పార్టీలు మారుతున్న వారంతా కేవలం గ్రూపులతో విడిపోతున్నామని బహిరంగంగా తెలియజేయడం విశేషం. గడిచిన దశాబ్దాలుగా తాము ఇదే పార్టీలో ఉన్నామని కానీ కొందరి వలన తాము పార్టీ మారుతున్న పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తెదేపా అభ్యర్థి గడిచిన రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు చేపట్టి ఉన్నారు. ప్రతి కార్యక్రమానికి హాజరవుతూ ప్రజలకు దగ్గరయ్యారు. భవిష్యత్తులో అత్యధిక అధికారం చేపట్టడం ఖాయమని రానున్న రోజులు మనమే అంటూ సూపర్ సిక్స్ తో పాటు తెదేపా ప్రభుత్వం అందజేస్తున్న హామీలను ప్రజల దరి చేర్చిన మాట మాత్రం వాస్తవం. కానీ నియోజకవర్గంలో ఒక వర్గాన్ని పూర్తిస్థాయిలో విస్మరించారని ఆ వర్గం వారే తెలియజేస్తున్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న ఆ వర్గాన్ని ఆయన కనీసం పట్టించుకోవడంలేదని అ వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు తెలియజేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు అధిష్టానానికి తెలియచేసిన వారు సైతం తమను విస్మరించారని భవిష్యత్తు ఎన్నికల కోసం తాము ఎదురుచూస్తున్నట్లు వారు అంటున్నారు. తమ పార్టీలో చేరికలు జరుగుతున్న కూడా తమకు తెలియ జేయకపోవడం తమను పూర్తిస్థాయిలో పక్కన పెట్టడం దారుణమని వారు అంటున్నారు. రాజకీయాలనేవి నైతిక విలువలతో చేయాలని అలా కాక పార్టీ పుట్టుక నాటి నుండి ఉన్న తమను కాదని రాజకీయాలు చేయడమే కాక తమను పక్కన పెట్టడం తమతో పని లేకుండా రాజకీయాలు చేయటం సమంజసమేనా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో నిత్యం పార్టీలో చేరికలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నారని చేరికలు ఏ పార్టీకి అనుకూలమో తెలియజేయాలని వారు అంటున్నారు... ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రాజకీయ వేడి పూర్తి స్థాయిలో రగిలింది. చేరికలతో తాము గెలుపు సాధించినట్లే అంటూ ఒక పార్టీ అభ్యర్థులు తెలియజేస్తుంటే వాపును చూసి గెలుపు అనుకోవద్దు అంటూ మరో పార్టీ అభ్యర్థులు అంటున్నారు. భవిష్యత్తులో నియోజకవర్గం మరోమారు పులివెందుల కావడం తథ్యమని వారు తెలియజేస్తున్నారు. చేరికలతో బలంగా ఉన్నామని తెలియజేస్తున్న అంటున్న ఆ పార్టీలో దశాబ్దాలు తరబడి ఉన్న నాయకులు ఎందుకు ఆ పార్టీలో ఇమడలేక పోతున్నారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

## తండా వాసుల నీటి కష్టాలు తీర్చేది ఎవరు ?



అగ్నిన్యూస్,గిద్దలూరు:మండలంలోని ఓబులాపురం తండాలో భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు వాడుక నీటికి ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇటీవల గ్రామస్థులు గ్రామానికి ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతంలో పగలే డీప్ బోర్ వేసి మోటారు ఏర్పాటు చేసుకున్నారు. డీప్ బోర్లు వేసే సమయంలో గుర్తించని అటవీశాఖ అధికారులు తీరా తండ వాసులు నీటి ఇబ్బందులు తొలిగాయనుకున్న సమయంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది అటవీప్రాంతంలో డీప్ బోర్లు ఉందంటూ తొలగిస్తున్నారు. అధికారులు స్పందించి నీటి కష్టాలు తీర్చాలని తండావాసులు కోరుతున్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్, మార్కాపురం: దరిమడుగు ఎస్సీపాలెం లో గత కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న కవలకుంట్ల ఫిలిప్‌ను, మాజీ జడ్ పి టి సి జవ్వాజి రంగారెడ్డి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యం పి టి సి పేతురు, వై ఎస్ ఆర్ సి పి ముఖ్య నాయకులు, ఎస్సీ పాలెం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవి సమ్మేళనం పోస్టర్లు ఆవిష్కరణ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం శ్రీ కళావేదిక జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిముక్కుల నాసరయ్య ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎన్.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు తులసి మల్లికార్జున నాయక్ లు జాతీయ ఉగాది శతాధిక కవిసమ్మేళనం (132) వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఉగాది పండుగ పురస్కరించుకొని కవి సమ్మేళనం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గొట్టిముక్కల నాసరయ్య తెలిపారు.

## విద్యుత్‌శాఖ ఈఈ ఏకపక్ష ధోరణిపై నిరసన



అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్ఫర్స్ బ్యాన్ ఉన్న సమయంలో కంపెనీ ఉత్తర్వులేమీ లేకపోయినా ఆయన ఏకపక్ష ధోరణితో అనుకూలమైన వారికి మ్యూచువల్ ఆర్డర్స్, యుటిలైజేషన్ ఆన్ అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ అని ఆర్డర్స్ రకరకాలుగా ట్రాన్ఫర్స్ ఇస్తున్నందున మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 యూనిట్ సభ్యులు సోమవారం నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కంచర్ల మల్లికార్జునరావు, డివిజనల్ సెక్రటరీ చల్ల రవికాంత్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆ శాఖ ఏ పి ఈ ఈ యూనియన్ ఉద్యోగుల ధర్నా విద్యుత్ శాఖ అధికారి డిఈ తీరును నిరసిస్తూ భోజన విరామ సమయంలో నినాదాలు చేశారు. లంచం కొట్టు ఆర్డర్ పట్టు స్కీమ్ ను వెంటనే ఆపాలనీ, బదిలీ వ్యాపారం ఆపాలనీ, గిద్దలూరు రూరల్ పోస్ట్, అన్నంపల్లి ఎస్ఎస్ పోస్ట్ అమ్ముకున్నారని, డిఈ విటిలైజేశన్ ను వెంటనే రద్దు చేయాలనీ, డిప్యుటేషన్ను వెంటనే రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు.

## రైతుకోసం మోదీ ప్రభుత్వ కృషి అజరామరం

### బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



అమరావతి: బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాలకు సాధికారత కల్పించడంపై దృష్టిసారించారని.. ఇందులో భాగంగా ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. వందల ఏళ్ల నుంచే భారతదేశం వ్యవసాయాధారిత దేశం. లోతుగా పాతుకుపోయిన వారసత్వం కారణంగా, వ్యవసాయం, దాని అనుబంధ రంగం చాలా మందికి జీవనోపాధిగా మారిందని. అయితే కాలాలు మారినా రైతును పట్టించుకునే వారు కరువయ్యారు.. దీంతో ఆర్థికంగా చితికిపోయారని ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతే రాజుగా అవతరించాడని అన్నారు. దేశ జనాభాలో దాదాపు 58 శాతం మందికి వ్యవసాయం ప్రధాన జీవనాధారం అయితే, మోదీ కృషి కారణంగా వ్యవసాయ రంగంలో భారతదేశం కూడా ప్రపంచ వ్యాప్తంగా బలమైన స్థానాన్ని ఆక్రమించిందని ఏలూరి స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం కృషికి ఫలితంగా ప్రస్తుతం, భారతదేశం ధాన్యం, పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉందని. అలాగే పండ్లు, కూరగాయలు, టీ, పెంపకం చేపలు, మిరప, పత్తి, చెరకు, గోధుమలు, బియ్యం, పత్తితో పాటు చక్కెర ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉందన్నారు. వీటన్నిటి సాగులో రైతుకు తోడుగా నిలవడం వలనే నేడు అగ్రస్థానంలో ఉండగలిగామన్నారు. ముఖ్యంగా రైతులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కోట్లాది కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి)లను జారీ చేయడంతోపాటు.. ఏటా ప్రతి రైతుకు 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అలాగే పెద్దఎత్తున బ్యాంకుల చేత రుణాలు ఇప్పించడంలో మోదీ ప్రభుత్వ కృషి అజరామరం అన్నారు. రైతు సంక్షేమం మోదీ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని ఏలూరి రామచంద్రారెడ్డి చెప్పారు.

## తేనీటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి



అగ్నిన్యూస్, గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని గర్రెవారి వీధిలో వైసీపీ నాయకులు గర్రె వెంకటేశ్వర్లు (చిరంజీవి) ఆహ్వానం మేరకు గిద్దలూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కెపి నాగార్జునరెడ్డి తేనెటి విందుకు హాజరయ్యారు. ఈ తేనీటి విందులో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే మన లక్ష్యం


## – మాజీ ఎయంసి చైర్మన్ గుంటక



అగ్నిన్యూస్, మార్కాపురం : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుని, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించడమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగా, కార్యకర్తలుగా మనందరి లక్ష్యం అని మార్కాపురం ఎయంసి మాజీ ఛైర్మన్, వైకాపా సీనియర్ నాయకులు గుంటక సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని దరిమడుగు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న మనందరి పైన పెట్టుకున్న నమ్మకాన్ని నిలపెట్టాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపైన ఉందన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రావడం కోసం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. దరిమడుగు గ్రామంలో సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్‌రెడ్డి, పలువురు వైకాపా నాయకులు గుంటక సుబ్బారెడ్డిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగ సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం గుంటక సుబ్బారెడ్డి, దరిమడుగు పంచాయతీ పరిధిలోని ఆటోనగర్‌లో వైకాపా విజయం కోసం ప్రచారం చేపట్టారు. ఆటోనగర్ విస్తరణ, అభివృద్ధికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన కృషిని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పత్తి కృష్ణ, దరిమడుగు నాయకులు బట్టగిరి శివారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, తిప్పారెడ్డి,రంగారెడ్డి, గుమ్మ బాలరాజు, గుమ్మ సుబ్బారావు, జానపాటి మునయ్య, దూదేకుల పీర్ సాహెబ్,తిరుపతి వెంకటేశ్వర్లు (సింహాద్రి), మూల జోర్నెస్,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా టెన్త్ పరీక్షలు



అగ్నిన్యూస్, కంభం:స్థానిక వాసవి జూనియర్ కాలేజీలో పదవ తరగతి పరీక్షలు మొదలయ్యాయి. పది పరీక్షలకు బందోబస్తు ఏర్పాటు చేశారు. కంభం లో ఉన్న అన్ని సెంటర్లలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అక్కడ తల్లిదండ్రులు గాని ఇతర వ్యక్తులు గాని ఉండరాదనీ, అదేవిధంగా పరీక్షా కేంద్రాలకు దగ్గర్లో ఉండే జిరాక్స్ సెంటర్లు పరీక్ష అయిపోయే వరకు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదని పోలీసులు హెచ్చరించారు. ఈ విధమైన కఠిన ఆంక్షల నడుమన 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. వాసవి జూనియర్ కాలేజీలో ప్రశాంతమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయని విద్యార్థులు ఆహ్లాద కరమైనవాతావరణంలో పరీక్షలు బాగా రాస్తున్నారని చీఫ్ సూపరిండెంట్ ఎన్ భాస్కర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ డి వెంకటేశ్వర్లు తెలిపారు.

## సృజనాత్మకతను ప్రోత్సహించేందుకే బిజినెస్ ప్లాన్ పోటీ





అగ్ని న్యూస్, మార్కాపురం: విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకే బిజినెస్ ప్లాన్ పోటీ నిర్వహించనున్నట్లు ఇందిరా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ తెలిపారు. మార్కాపూర్‌లోని ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ బిజినెస్ ప్లాన్ పోటీని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, సివిల్ ఇంజినీరింగ్ హెడ్ జె.సాయిబాబా నాయకత్వం వహించారు. విజేతలలో గొప్ప వ్యాపార ఆలోచనలతో వచ్చిన ఓ. కృష్ణ, సాయి త్రిష, కె. శ్రావణి ఉన్నారు. అధ్యాపకులు దుర్గా ప్రసాద్, నరసింహ, వాణి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ పోటీ దాని విద్యార్థులలో ఆవిష్కరణ వ్యవస్థాపకతను పెంపొందించడానికి కళాశాల యొక్క నిబద్ధతను చూపింది.

# డామిట్ కథ అడ్డం తిరిగింది...!

### తిరిగి వైసీపీలోకి పుల్లలచెరువు నాయకులు

### మా నాయకుడు అనుకుంటే ఒక్కరు టిడిపిలో ఉండరు .. ఉడుముల



అగ్ని న్యూస్, దోర్నాల: ఇంతకి టిడిపి నాయకులు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారా ? లేక నాయకులు టిడిపి ని బురిడీ కొట్టిస్తున్నారా?వివరాల్లోకి వెళ్తే టిడిపి జాతీయ అధ్యక్షుడు లోకేష్ సమక్షంలో పుల్లలచెరువు మండలానికి సంబంధించి వైసీపీ నాయకులు భారీ ఎత్తున టిడిపిలో చేరికలు చేరినట్టు హడావిడి చేశారు.సీన్ కట్ చేస్తే సోమవారం దోర్నాల లో వైసిపి పార్టీ నూతన కార్యాలయన్ని ప్రారంభోత్సవానికి వచ్చిన తాటిపర్తి సమక్షంలో మళ్లీ వైసీపీలో చేరిన ఎల్లారెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపి వాళ్లు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి టిడిపి కండువా కప్పారని నాకు అక్కడికి వెళ్లలేక విషయం తెలియదని ఎద్దేవా చేశారు.తిరిగి సోమవారం పార్టీ కండువా కప్పి తిరిగి ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీలోకి ఒకరిద్దరు వెళ్తే వారు రాజమౌళి లాగా గ్రాఫిక్స్ క్రియేట్ చేసి పుల్లలచెరువులో వైసిపి ఖాళీ అని ప్రచారం చేసుకుంటున్నారని, మా పార్టీలో మా నాయకుడి మీద నమ్మకంతో వందల మంది చేరికలు జరుగుతున్నట్లు విష ప్రచారం చేస్తున్నారన్నారు.నిజంగా మా నాయకుడు తాడిపత్రి చంద్రశేఖర్ మీలాంటి రాజకీయాలు చేస్తే టిడిపి పక్కన ఒక్కరంటే ఒకరు మిగలరని ఆయన తేల్చి చెప్పారు.

## నియమాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు



అగ్ని న్యూస్,మార్కాపురం: సచివాలయాలు, ఆర్ బి కే లు, వెల్‌నెస్ సెంటర్‌లలో నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం డియల్డీఓ సాయికుమార్, యం పి డి ఓ తోట చందన లు హెచ్చరించారు. సోమ వారం మార్కాపురం మండలంలోని వేములకోట, చింతగుంట, తిప్పాయపాలెం లోని సచివాలయాలు, ఆర్ బి కే లు, వెల్‌నెస్ సెంటర్‌లతో పాటు గ్రామాల్లో సందర్శించి ఎంసీసీ ఉల్లంఘనలు జరుగుతున్నాయనే అంశంపై వారు పరిశీలించారు.

## సమస్యలు పరిష్కరించడంలో విఫలం

### విద్యుత్ ఉద్యోగుల నిరసన



అగ్నిన్యూస్, యర్రగొండపాలెం, డివిజన్లోని విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి నాగేశ్వరరావు విఫలమయ్యారని ఏపి ఈ ఈ యు-1104 యూనియన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కే మల్లికార్జునరావు సిహెచ్ రవికాంత్ విమర్శించారు. ఇటీవల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్లను రద్దు చేయాలని అలాగే అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యాచరణలో భాగంగా సోమవారం డివిజన్ ఆఫీస్ మార్కాపూర్ వద్ద మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్లోని యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 21వ తేదీ నుండి డివిజన్ ఆఫీస్, మార్కాపురం వద్ద రిలే నిరాహారదక్షలు కొనసాగుతాయని వారు తెలిపారు.

తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత వాస్తవమో... **వచ్చే ఎన్నికల్లో వై పాలెంలో వైకాపా విజయం**

## యర్రగొండపాలెం వైకాపా అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్








అగ్నిన్యూస్,దోర్నాల: సూర్యుడు తూర్పున ఉదయించడం.. పడమర అస్తమించడం అనేది ఎంత వాస్తవమో.. 2024 లో జరిగే ఎన్నికల్లో యర్రగొండపలెంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, జగన్ ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవమని, ఇది తథ్యమని వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అందరం మద్దతుగా నిలవాలని తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. దోర్నాల పట్టణంలో నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి తాటిపర్తి చంద్రశేఖర్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్నందున మనమంతా సీఎం జగన్మోహన్ డ్డికి మద్దతు నిలిచి రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేయాల న్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలే పెత్తనం చెలాయించాయని, కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటికే వస్తున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేశారని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి, పేద బడుగు, బలహీన వర్గాల కోసం సంక్షేమ ఫలాలను అందించేందుకు వలంటీర్ల వ్యవస్థను తెచ్చారని కొనియాడారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలం దించాలని అన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అందిస్తున్నందున అర్హులంతా సద్వినియోగం చేసుకొని అభి వృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గంట రమణారెడ్డి, ఎంపీపీ గుమ్మ పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, అబ్దుల్ మజీద్, ఉప సర్పంచ్ రసూల్ పాల్గొన్నారు.

## తెదేపా లో చేరిన వైసిపి మైనార్టీ నాయకులు



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు నగరంలోని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జనార్దన్ నివాసం నందు 3వ డివిజన్ (ప్రకాశం కాలనీకి ) చెందిన మైనారిటీ వైసీపీ నాయకులు షేక్ మీరావాలి, షేక్ మహబూబబాషా, షేక్ సుభాని, షేక్ కాలీషా, షేక్ బాజీ లు టీడీపీలో చేరారు. సోమవారం పార్టీలో చేరిన వారికి దామచర్ల జనార్దన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు 25 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, పఠాన్ మహమ్మద్ ఖాన్, షేక్ గౌస్ బాషా (బాబు), డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయం ప్రకారం ఎన్నికల్లో పనిచేద్దాం




### – జనసేనాని కాశీనాథ్

అగ్ని న్యూస్, మార్కాపురం : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి తరపున పోటీచేసేవారికి పొత్తు నిర్ణయం మేరకు కలిసి పనిచేద్దామని మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ కోరారు. సోమవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ఆదేశానుసారంగా పనిచేయాలని నిర్ణయించామని తెలిపారు.






## క్వారీ కుంటలో మునిగి
## ఇద్దరు విద్యార్థులు మృతి




అగ్ని న్యూస్, దోర్నాల:మండలంలోని యడవల్లి వద్ద ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. విద్యార్థులు ఇరువురు కుంటలో ఈత కోసం వెళ్లి అందులో మునిగి మృతి చెందారు.ఎస్సై అంకమరావు సంఘటన స్థలానికి చేరుకుని క్వారీ కుంటలో నుంచి మృతదేహాలను బయటకు తీయించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఇద్దరు విద్యార్థులు మృతి చెందడాంతో విద్యార్థుల కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని, ప్రమాదకరమైన ఇలాంటి చోట్లకు వెళ్ళినపుడు జాగ్రత్తగా ఉండాలని తెలియజేయాలనీ, సూచించారు.





**అగ్ని పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..**
**9441533080**



Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)